**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 22 సెప్టెంబర్, 2018.**

**రాష్ట్రంలో అణువిద్యుత్ ప్లాంటు ఆలోచన ఉపసంహరించుకోవాలి.**

కొవ్వాడలో తలపెట్టిన వినాశకర న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ ఉపసంహరించుకోవాలని, కావలిలో మరో న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ పెట్టాలనే ఆలోచనను విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో విద్యుత్ మిగులులో ఉందని అందువల్ల కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం నుండి రాష్ట్రానికి విద్యుత్ అవసరం లేదని సాక్షాత్తు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి కళా వెంకటరావు ప్రకటించారు. వినాశకరమైన అణు విద్యుత్ కుంపటిని మన ప్రజలపై రుద్దడం ఏమాత్రం సహేతుకం కాదని చాలా కాలంగా ఆందోళన సాగుతోంది. నెల్లూరు జిల్లా కావలి ప్రాంతంలో మరో అణువిద్యుత్ కేంద్రం ప్రతిపాదన అర్థం లేనిది. ప్రమాదకరమైనవని ప్రజలు గుజరాత్‌లోని మితివిర్ధి ప్రాంతంలో తిరస్కరించిన ప్లాంటును కొవ్వాడలో, పశ్చిమబెంగాల్ హరిపూర్ ప్రాంతం తిరస్కరించిన విద్యుత్ ప్లాంట్‌ను కావలిలో స్థాపించాలనే ప్రభుత్వ ఆలోచన రాష్ట్ర ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడకపోగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరం. కొవ్వాడ నుండే విద్యుత్ అవసరం లేనప్పుడు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు కేవలం కార్పొరేట్లు, అంతర్జాతీయ పెట్టుబడి దార్ల ప్రయోజనాలకోసమే ఈ ప్లాంటుల ఏర్పాటుకు అంగీకరించినట్లుగా ఉన్నది. జపాన్‌లోని ఫుకుషిమా అణువిద్యుత్ ప్లాంట్ ప్రమాదం, రష్యాలోని చర్నోబిల్ లాంటి ప్రమాదాల్లో నేటికీ ఎటువంటి మార్పు లేదు. అణువిద్యుత్ ప్లాంటుల్లో ప్రమాదాలు అనివార్యం. దీని వల్ల రాష్ట్రంలో తీవ్రమైన ప్రమాదాలు కొని తెచ్చుకునే అవకాశం ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొవ్వాడ అణువిద్యుత్ ప్లాంట్ నిలుపుదల చేయాలని, కావలిలో అణు విద్యుత్ ప్లాంటు పెట్టాలనే ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కొవ్వాడలో సేకరించిన భూమిని రైతులకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

అమెరికా, యూరప్‌తో సహా ప్రపంచ దేశాలు అణువిద్యుత్ నుండి వెనక్కి తగ్గుతున్న దశలో మన రాష్ట్రంలో ఈ ప్లాంటు పెట్టడం అర్థరహితం. తమిళనాడులోని కొడైకుళం ప్లాంటును ప్రజలు తిరస్కరించిన అనుభవాన్ని కూడా గమనంలోకి తీసుకొని ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి